నేటి దినపత్రిక
సూర్య
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
గురువారం18
జనవరి 2024
పేజీలు 8

# టిడిపిలో బీసీలకు చోటుదక్కేనా..!!

**- ఉదయగిరి, కావలి, కందుకూరుల పై ఆశలు**

**- నెల్లూరు ఎంపీ అభ్యర్థిపై మల్ల గుల్లాలు - చంద్రబాబు పర్యటన లో.. కొన్ని సీట్లు ప్రకటించే ఛాన్స్**



**నెల్లూరు, మేజర్ న్యూస్** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి బీసీలకు పెద్ద పేట వేస్తూ వస్తోంది. ఇప్పటికీ టిడిపిని బీసీల పార్టీగా చెబుతుంటారు. అయితే వచ్చే ఎన్నికల్లో బీసీలకు జిల్లాలో ఎక్కడ నుండి సీటు కేటాయిస్తా రో అర్థం కాక ఆ పార్టీ నేతలే తలలు పట్టుకుంటున్నారు. ఇప్పటికే అధికార పార్టీ నెల్లూరు సిటీని బీసీలకు కేటాయించింది. దీంతోపాటు కందుకూరు నియోజకవర్గాన్ని బీసీలకు కేటాయించాలని భావిస్తున్నట్లు సమాచారం. అలాగే రాజ్యసభ సీటు బీద మస్తాన్ రావు కి ఇచ్చి బీసీల పట్ల తమకున్న చిత్తశుద్ధిని వైసిపి నిరూపించింది. కానీ టిడిపి లో ఇప్పటివరకు ఊసే లేకపోవడం బీసీ ను కలవరపరుస్తోంది.

**- ఉదయగిరి, కావలి, కందుకూర్ లపై ఆశలు**

నెల్లూరు పార్లమెంటు పరిధిలో సుమారు 60 శాతం మంది బీసీలు ఉన్నారు. అందులో ఒక్క యాదవ సామాజిక వర్గమే లక్ష 29 వేల ఓట్లు ఉన్నట్టు సమాచారం. కాగా ఉదయగిరిలో 30 వేల కోట్లు, కావలిలో 30 వేలు, కందుకూరులో 36వేల ఓట్లు ఉన్నాయి. దీంతో బీసీల డిమాండ్ పెరిగింది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బీసీల విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపుతుండగా, టిడిపి మాత్రం ఇంకా లెక్కలు వేస్తూనే ఉంది. గతంలో ఈ పరిస్థితి ఉండేది కాదని బీసీ నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పైకి నటిస్తున్న.. లో లోపల మాత్రం బీసీలు రగిలిపోతున్నారు. మరి ఈ ఎన్నికల్లో బీసీలకు ఛాన్స్ ఉంటుందా.. ఉండదా అన్నదానిపై సర్వత్ర ఆసక్తి నెలకొంది.

**- నెల్లూరు ఎంపీ అభ్యర్థి పై మల్ల గుల్లాలు**

ఇదిలా ఉంటే నెల్లూరు పార్లమెంటు టికెట్ టిడిపిలో ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పటికే అధికార పార్టీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి పేరు అధికారికంగా ప్రకటించింది. మరి ఆయనపై పోటీకి ఎవరిని నిలబెడతా రో.. అన్నదానిపై చర్చ సాగుతోంది. ఈ దఫా కొత్త వారికి అవకాశం ఇస్తారా... లేదా సీనియర్లకు కేటా ఇస్తారా అన్న దానిపై కూడా ఆసక్తిని రేపుతోంది.. కాగా ఎంపీ టికెట్టు బీసీలకు కేటాయిస్తే దాని ప్రభావం జిల్లా మొత్తం ఉంటుందన్న ఆలోచనలో టిడిపి అధిష్టానం ఉన్నట్లు సమాచారం. దీంతో పలువురు బీసీల పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే కొద్దిరోజుల క్రితం మాజీ జడ్పీ చైర్మన్, టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చంచల బాబు యాదవ్ ఎంపీ టికెట్ కేటాయించాలని చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. పార్టీలో నాయకులందరితో సత్సంబంధాలు కలిగి ఉన్న చంచల బాబు కు పలువురు సీనియర్ నాయకులు కూడా మద్దతు ఇస్తున్నట్లు తెలుస్తోంది.

**- చంద్రబాబు పర్యటనలో అభ్యర్థుల పేర్లు ప్రకటించే ఛాన్స్..!**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల19 వ తేదీన ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజకవర్గంలో పర్యటించనున్నారు. దీంతో ఆశావాహుల్లో ఆశలు చిగురించాయి. తమకు టికెట్టు ప్రకటిస్తారా లేదా అన్నదానిపై వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. అయితే చంద్రబాబు పర్యటనలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పలు నియోజకవర్గాలకు సంబంధించి అభ్యర్థులను వెల్లడించే అవకాశం ఉందని టిడిపి నేతలు పేర్కొంటున్నారు. మరి ప్రకటిస్తే ఎవరి పేర్లు ప్రకటిస్తారా అన్నదానిపై ఆసక్తి రేపుతోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు పర్యటన తో ఆ పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో నన్ను ఆందోళన ఆ పార్టీలో నెలకొంది.

# సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

- ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారం పటాపంచలైంది
- అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి



**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) :** స్కిల్ డెవలప్మెంట్ కేసులో ప్రతిపక్ష నేత రిమాండ్ , అరెస్టు తదనంతర పరిణామాలపై ఇన్నాళ్లుగా ప్రభుత్వం పై చేస్తున్న విష ప్రచారం నిన్నటి సుప్రీం కోర్టు తీర్పుతో పటాపంచల యిందని ప్రభుత్వ అదనపు అడ్వకేట్ జనరల్ పొన్నవోలు సుధాకర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నెల్లూరు నగరంలోని ప్రవేటు హెూటల్లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో 371 కోట్ల ప్రభుత్వ నిధులు దుర్వినియోగం అయినట్లు కేంద్ర ప్రభుత్వ దర్యాప్తు సంస్థ లేఖ ద్వారా బయటపెట్టినప్పుడు, ప్రస్తుత ప్రభుత్వం చేష్టలుడికి ఉండాలని కోరుకోవడం ప్రతిపక్షాలకు తగదన్నారు.

భాధ్యత గల ప్రభుత్వం అన్ని మార్గాల్లో సమాచారం సేకరించి, సిఆర్ పి 164 స్టేట్మెంట్ల ఆధారంగా రాగద్వేషాలకు అతీతంగా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. కనుకనే ఈ కేసులో ఎటువంటి రాజకీయ కక్ష లేదని దేశ అత్యున్నత న్యాయస్థానం విస్పష్టంగా ప్రకటించి, కేసును క్వాష్ చేయవలసిన అవసరం లేదని ప్రకటించిందన్నారు.

ఇన్ని రోజులుగా ప్రభుత్వాన్ని , కేసులను వాదించే న్యాయవాదులను వ్యక్తిగతంగా టార్గెట్ చేసుకుని దూషించడం , వివిధ మాధ్యమాల ద్వారా వ్యవస్థలను మేనేజ్ చేస్తున్నారని పరుష పదజాలంతో వ్యక్తిత్వ హననానికి పాల్పడటం తదితర విష ప్రచారానికి

మిగతా 2లో

# ఆదాలపై దుష్ప్రచారం దారుణం

**- మితిమీరిన ఎల్లో మీడియా ఆగడాలు**

**- మండిపడ్డ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి**



**నెల్లూరు,మేజర్న్యూస్:**నెల్లూరు ఆదాల ప్రభాకర్ రెడ్డి పై అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మవద్దని పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో పేర్నేటి కోటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని చానల్స్ లో ఆదాల ప్రభాకర్ రెడ్డి లోకేశ్ ను కలిశారని దుష్ప్రచారాలు చేస్తున్నారని, అవన్నీ అవాస్తవాలే అని అన్నారు. వైసిపి రూరల్ ఎమ్మెల్యేగా ఆదాల పోటీ చేస్తారని స్పష్టం చేశారు. నెల్లూరు రూరల్ లో 18 పంచాయితీలు, 26 డివిజన్లకు 160 కోట్లు అభివృద్ధి పనులు జరిగాయని తెలిపారు. వైయస్సార్ పార్టీ నుంచి నెల్లూరు రూరల్ లో ఆదాల సత్తా ఉన్న నాయకుడని, ఆయన భారీ మెజార్టీతో గెలుస్తారనే భయంతో కొంతమంది రాజకీయ నాయకులు ప్రజలను కన్ఫ్యూజన్ చేసి మైండ్ గేమ్ ఆడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణ ప్రసాదు, ఆనంద్ రెడ్డి, రావు శ్రీనివాసరావు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూ పంపిణీ ఎవరెవరికి జరుగుతోందో పేర్లు డిస్ ప్లే చేయాలి..

**మాజీ మంత్రి సోమిరెడ్డి..**



# సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి పనిచేయండి: దేవసింగ్ చౌహాన్.



## కేంద్ర ఐటీ,సమాచార శాఖా మంత్రితో దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి భేటీ.



**చిట్టమూరు మేజర్ న్యూస్** తిరుపతి జిల్లా కోట,వాకాడు మండలాలో నిర్వహించిన వికసిత్ భారత్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి,పాల్గొన్న కేంద్ర ఐటీ, సమాచార శాఖా మంత్రి శాఖ దేవసింగ్ చౌహాన్ తో భారతీయ జనతా పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్ర రెడ్డి భేటీ అయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ నిర్వహణ, జిల్లా,మండల స్థాయిలో పార్టీ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్న ఆయన పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని సూచించారన్నారు. పార్టీ స్థానిక పరిస్థితులపై వివరించి, మర్యాదపూర్వకంగా కలుసుకోవడంపై ఆనందం వ్యక్తం చేశారు. మండల నాయకత్వం పనితీరుపై హర్షం వ్యక్తం చేసిన మంత్రి కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి మోదీని ముచ్చటగా మూడోసారి ప్రధానమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారన్నారు. శరత్ చంద్రారెడ్డి తో పాటు పార్టీ సీనియర్ నాయకులు వెంకట సుబ్బారెడ్డి,ప్రధాన కార్యదర్శి సుంకర రమణయ్య, కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి యుగంధర్ రెడ్డి, మండల యువ మోర్చా నాయకులు భాను వర్ధన్ రెడ్డి లు పాల్గొన్నారు.

# జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం'

**గూడూరు రూరల్.మేజర్ న్యూస్.** ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ప్రతి పేదవాడు ఆనందంగా ఉండాలంటేమళ్లీ జగనన్నే సీఎం కావాలని గూడూరు జడ్పిటిసి సభ్యురాలు ఊటుకూరు యామినిఅన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో 98శాతం నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వానిదని, ప్రతి కార్యకర్త కాలర్ ఎగరేసేలా జగనన్న పాలన ఉందని రాష్ట్రంలోని అన్ని, వర్గాల ప్రజలు ఏ సమస్యా లేకుండా సమసమానత్వ భావంతో. సుఖ సంతోషాలతో. ఆయురారోగ్యాలతో జీవించా కాలన్నదే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అభిమతమని తెలిపారు. అందుకోసమే ఆయన రాష్ట్రంలో పేదరిక నిర్మూలనకు చిత్తశుద్ధితో పూనుకున్నారనీ. పెత్తందారు లపై ఒంటరి పోరుకు సన్నద్ధమ
య్యారనీ. ఆమె వెల్లడిం చారు. ఎవరు ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా రావడం తథ్యమని ఆమె పలికారు. దేశంలో అత్యుత్తమ పనితీరు కనబరిచిన అతికొద్ది మంది ముఖ్యమంత్రుల జాబితాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముందు వరుసలో నిలిచారు అని అధికారంలోకి వచ్చిన అతి తక్కువ కాలంలోనే అనేక ప్రజా సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన సీఎంగా ఖ్యాతి గడించారు అని ఆమె అన్నారు. అనతి కాలంలో అనేక పథకాలు జాతీయ స్థాయిలో నాలుగో స్థానంలో నిలిచిన వైయస్ జగన్ పరిపాలనా ప్రజలు బ్రహ్మరథం పట్టారని ఆమె అన్నారు. ఎన్నికల సమయంలో ప్రకటించిన మేనిఫెస్టోలోని అంశాలను ఆరు నెలల్లోనే నెరవేర్చేలా అనేక పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంగతి తెలిసిందే. అమ్మఒడి, నాడు%--%నేడు, వచ్చే విద్యా సంవత్సరం



నుంచి ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లిష్ మీడియం, వైయస్ఆర్ రైతు భరోసా, జగనన్న విద్యా దీవెన (పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్), జగనన్న వసతి దీవెన (హాస్టల్ ఖర్చులకు ఏటా రూ. 20 వేలు), ఆరోగ్యశ్రీ, తదితర అనేక పథకాలతో పాటు ఎన్నో కార్యక్రమాలు అమలు చేసిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డి కేదక్కుతుందన్నారు. ముఖ్యమంత్రివైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి ఇప్పటికే పలు సంక్షేమ పథకాలతో ప్రజానేతగా పేరు తెచ్చుకొన్నారు అని ఆయన అన్నారు. ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి సరిలేరు అంటూ ఆంధ్రావని ముక్తకంఠంతో నినదిస్తోంది.

# క్రికెట్ టోర్నమెంట్స్ లో ఆలీ లెవెల్స్ టీం విజేత



**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరులో సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఎం ఎం సి ఎల్ క్రికెట్ పోటీల్లో ఆలీ లెవెల్స్ టీం విజేతగా నిలిచింది ఈనెల 14వ తేదీ నుండి ప్రారంభమైన పోటీల్లో ఈ పోటీల్లో 16 టీంలు పాల్గొన్నారు బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచ్లో వింజమూరు హెూం టీం ఆలీ లెవెల్స్ టీం తలపడగా ఆలీ లెవెల్స్ టీం విన్నర్స్ గా నిలిచింది హెూమ్ టీం రన్నర్స్ గా తమ స్థానాన్ని సాధించుకుంది మెయిన్ అఫ్ ది మ్యాచ్ గా ఆది మేన్ ఆఫ్ ది సిరీష్ గా యాసిన్ నిలిచారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో విశ్రాంత డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కె మాశిలామణి ఎంపీటీసీ సభ్యులు పల్లాల కొండారెడ్డి షేక్ తాడిచెట్ల కాలేశా ముఖ్య అతిథులుగా హాజరై మొదటి బహుమతి 24 వేల 716 రెండవ బహుమతి 15,716 రూపాయల పూరు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వింజమూరు పట్టణంలో ఎం ఎం సి ఎల్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల నుండి నిరంతరాయంగా క్రికెట్ పోటీలు నిర్వహించడం ఎంతో శుభ పరిణామం తెలిపారు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించడంలో అంతేకాకుండా జిల్లా స్థాయిలో పరిచయం చేసేందుకు కూడా జిల్లా స్థాయిలో నిర్వహించడం ఈ పోటీలు దోహదపడతాయన్నారు బహుమతులు అందుకున్న టీంలను వీరు అభినందించారు కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యులు ఎం ఎం సి ఎల్ వ్యవస్థాపకులు అబ్దుల్ సలాం ఎం ఎం సి ఎల్ నిర్వాహకులు తదితరులు ఉన్నారు

## సుప్రీంకోర్టు తీర్పు చంద్రబాబుకు చెంపపెట్టు

ఈ తీర్పు చెంపపెట్టని అన్నారు. మహిళా న్యాయమూర్తులను సైతం వదలకుండా విమర్శించిన వారు ఇప్పుడు సమాధానం చెప్పవల్సిన అవసరం ఉందన్నారు. అదేవిధంగా దేశంలో ఎక్కడా లేని విధంగా మాజీ ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తికి రిమాండ్ , అరెస్టు తదితర న్యాయ ప్రక్రియల్లో ప్రభుత్వం ఎంతో సహకారం అంచిందన్నారు. ప్రతిపక్ష నేత వయసును దృష్టిలో పెట్టుకుని జైలు మాన్యువల్ ప్రకారం లభించని సౌకర్యాలు కూడా మానవతా దృక్పథంతో, సహృదయంతో ప్రభుత్వం అందజేసిందన్నారు. కేవలం నోటీసు ఇవ్వలేదని , ముందస్తు అనుమతి తీసుకోలేదని తదితర సాంకేతిక కారణాల నెపం చూపి కేసు నుండి తప్పించుకోవాలని ప్రయత్నించడం, వాటిని విపరీతంగా ప్రచారం చేయడం, చట్టానికి అతీతులమనే భావనతో ప్రజలను తప్పు దోవ పట్టించే కార్యక్రమాలు చేయడం భావ్యం కాదన్నారు. ఈ కేసులో ఇప్పటివరకు చేసిన ప్రభుత్వ వాదనలు అన్నీ సక్రమమని గౌరవ సుప్రీం కోర్టు తీర్పు ద్వారా రుజువయిందన్నారు. స్కిల్ డెవలప్మెంట్ కేసు పూర్వాపరాలు తెలిసిన వ్యక్తిగా ఈ విషయాలన్నింటినీ ప్రజలకు తెలియజేయడం తన భాధ్యతగా భావించానన్నారు.

## భూ పంపిణీ ఎవరెవరికి జరుగుతోందో పేర్లు డిస్ ప్లే చేయాలి..

**పొదలకూరు మేజర్ న్యూస్..** సర్వేపల్లి నియోజకవర్గంలో పేదల భూ పంపిణీ పేరుతో భారీ దోపిడి చేస్తున్నారని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆరోపించారు. బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దారు వీర వసంతరావుతో మండలంలోని భూ పంపిణీ కార్యక్రమంలో జరుగుతున్న పలు అవకతవకలు, అక్రమాలపై నిలదీశారు. వారి మధ్య కొద్ది సేపు మాటల యుద్ధం నడిచింది. తహసీల్దారు ,సోమిరెడ్డికి నిర్లక్ష్యం సమాధానం ఇవ్వడంతోనే తాను కార్యాలయానికి రావాల్సివచ్చిందని సోమిరెడ్డి తహసీల్దారు కార్యాలయం ముందు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎటువంటి గ్రామసభలు నిర్వహించకుండా, మేత, కొండ,వాగు పోరంబోకు భూములకు ఎలా పట్టాలు ఇస్తారని ప్రశ్నించారు. తన దగ్గర ఉన్నది ఫేక్ లిస్ట్ అయితే, ఒరిజినల్ లిస్ట్ ఏదో బయట పెట్టాలని తహసిల్దారును అడిగారు. మండలంలోని వరదాపురంలో సుమారు భారత్,రుస్తుం మైన్లలో 70 ఎకరాల్లో ఎటువంటి లీజు లేకుండా క్వారీలో అక్రమ మైనింగ్ జరుగుతు ంటే, కోట్ల రూపాయల దోపిడీ జరిగితే, లీజు లేని సమయంలో అది ప్రభుత్వ భూమి అవుతుందని తహసిల్దార్‌కి ఆ ప్రభుత్వ భూమిని రక్షించాల్సిన బాధ్యత లేదా అని ప్రశ్నించారు. న్యాయంగా పేదలకు పట్టాలు ఇస్తే సపోర్ట్ చేస్తానని, చట్ట విరుద్ధంగా భూదోపిడిని చేస్తే మాత్రం సహించేది లేదన్నారు. ఇదే కార్యాలయంలో అవినీతికి పాల్పడిన తహసిల్దార్ స్వాతి,తహసీల్దారు సస్పెండ్ అయ్యారని , ఈ భూ పంపిణీ లో అక్రమాలకు పాల్పడుతున్న ప్రస్తుత తహసిల్దార్ వీర వసంత రావు కి అదేగతి పడుతుందని హెచ్చరించారు..

ఈ కార్యక్రమంలో టిడిపి తిరుపతి పార్లమె ంటు అధ్యక్షులు నరసింహ యాదవ్, రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రాజంపేట మండల అధ్యక్షులు సుబ్బనరసయ్య,పొదలకూరు మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లికార్జున్ నాయుడు, సీనియర్ నాయకులు పులిపాటి వెంకటరత్నం నాయుడు, బక్కయ్య నాయు డు ,అక్కెం సుధాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, నెట్టెం. పెంచలయ్య, పల్లారపు. కృష్ణ. మద్దిరెళ్ళ. నరసింహులు, వి. రాజశేఖర్ రెడ్డి, అలుపూరు శ్రీనివాసులు, సాదం. గిరి,ఆదాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరులో ఎన్టీయార్ వర్ధంతి వేడుకలు నేడే

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో విశ్వవిఖ్యాతనటసార్వభౌమ, దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 28వ వర్ధంతి వేడుకలను ఈనెల18వతేదీ (గురువారం) ఉదయం 10గంటలకు ఘనంగా నిర్వహించనున్నామని ఆత్మకూరు పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని మున్సిపల్ బస్టాండు ఆవరణలోని డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ విగ్రహం వద్ద ఉదయం 10గంటలకు వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు. ఎన్టీయార్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించనున్నామని, అనంతరం పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని ఆయన తెలిపారు. ఈకార్యక్రమానికి ఆత్మకూరు నియోజకవర్గం, పట్టణం, మండలంలోని అన్ని గ్రామాల నుండి టిడిపి నాయకులు,కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, ఎన్టీయార్, బాలకృష్ణ అభిమానులు తదితరులందరూ భారీగా తరలిరావాలని చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఆంధ్రుల అభిమాన కథానాయకుడు, టిడిపి నాయకుడు నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలకు అభిమానగణం విరివిగా తరలిరావాలని తుమ్మల కోరారు.

## కార్యకర్తను పరామర్శించిన పసుపులేటి.



**బోగోలు మేజర్ న్యూస్:-**బోగోలు మండలం కప్పరాల తిప్ప గ్రామానికి చెందిన గోగుల సురేష్ కుమారుడు సునీల్ కు ఇటీవల రోడ్డు ప్రమాదం జరిగింది. కావలి పట్టణంలోని కందుకూరు హాస్పిటల్ నందు సునీల్ చికిత్స పొందుతున్నాడు. ఈ విషయాన్ని తెలుసుకున్న పసుపులేటి సుధాకర్ హాస్పిటల్ కి వెళ్లి సునీల్ ను పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. వైద్యులతో మాట్లాడి సునీల్ కు మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. హాస్పిటల్ కి వచ్చి తన కుమారుడిని పరామర్శించడంతో గోగుల సురేష్, ఆయన కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. నా కార్యకర్తలకు ఎలాంటి ఆపద వచ్చినా తాను ఏళ్ళవేలాల అండగా ఉంటానని పసుపులేటి సుధాకర్ హామీ ఇచ్చారు.

## జూపల్లి రాజారావు చూపు ఎటువైపు ? .



**వింజమూరు మేజర్ న్యూస్** ఉదయగిరి నియోజవర్గం వింజమూరు మండల వాసి అయిన జూపల్లి రాజారావు మొదటి నుండి ఒక పేద కుటుంబంలో పుట్టి అంచలంచలుగా తన ఎదుగుతూ మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ లో ఉంటూ మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కు విధేయుడుగా 2004లో నుండి కాంగ్రెస్ ప్రభుత్వం లో వైయస్ రాజశేఖర్ రెడ్డి అభిమానిగా తరువాత ఆయన తనయుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటుచేసిన తర్వాత మేకపాటి చంద్రశేఖర్ రెడ్డితో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరి మేకపాటి చంద్రశేఖర్ రెడ్డికి ముఖ్య విధేయుడుగా ఉంటూ ఉదయగిరి నియోజకవర్గంలో తనకు అంటూ ఒక స్థానాన్ని ఒక అనుచర గణాన్ని ఏర్పాటు చేసుకున్నారు వింజమూరు మండలంలో స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ఎంపీటీసీలదగ్గరుండి వారితో తిరుగుతూ వారి గెలుపు కోసం రాత్రి పగలు కష్టపడిన వ్యక్తి వింజమూరు మండలంలో ఏ కార్యక్రమం చేయాలన్న తన భుజ స్కందాలపై వేసుకొని దగ్గరుండి చేసేవారు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి జూపల్లి రాజా ని గుర్తించి 2021 లో వింజమూరు సొసైటీ చైర్మన్గా బాధ్యతలు అప్పగించారు ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్సీ క్రాస్ ఓటింగ్ జరిగిన తర్వాత చంద్రశేఖర్ రెడ్డి ఆమె సతీమణి శాంతి కుమారి పార్టీ నచ్చక అక్కడనుండి తెలుగుదేశం పార్టీ చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పార్టీలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు అప్పటినుండి జూపల్లి తరువాత సమన్వయకర్తగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి బాధ్యతలు తీసుకున్న రెండు మూడు నెలలు గడిచిన తర్వాత కొంతమంది మాటలు విని జూపల్లిని కొద్దిగా దూరం పెట్టారు తరువాత సొసైటీ పదవి కాలం అయిపోయింది అయినప్పటికీ జూపల్లి వైఎస్ఆర్సిపి పార్టీ అభిమానిగా విధేయుడుగా ఉంటూ ఉన్నాడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన కొన్ని కార్యక్రమాలలో పాల్గొనటం లేదు రాజగోపాల్ రెడ్డి ఎందుకో రాజారావును దూరం పెట్టే పరిస్థితులు వచ్చాయి అందువల్ల ఆయన ఎటువంటి కార్యక్రమంలో పాల్గొనటం లేదు జూపల్లి రాజారావు వైఎస్ఆర్సిపి లో కొనసాగుతాడా లేదా మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి లాగా తెలుగుదేశం పార్టీలోకి వెళ్తారా ఆయన దారి ఎటువైపు సాగుతుందో వేచి చూడాల్సి ఉంది

# పంచాయతీ అభివృద్ధి పనుల పై శిక్షణ కార్యక్రమం



**వింజమూరు మేజర్ న్యూస్** పంచాయతీ అభివృద్ధి పనులపై శిక్షణ కార్యక్రమం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగింది ఈవోపీఆర్డి కామేశ్వరరావు సూపరిండెంట్ మురళీకృష్ణ ఆధ్వర్యంలో

పంచాయతీ కార్యదర్శులు గ్రామ సర్పంచులు సచివాలయ డిజిటల్ సహాయకులకు జరిగిన ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ పంచాయతీ అభివృద్ధికి నిర్దేశించిన నిధులను బడ్జెట్లో ఆమోదించిన పనులకు మాత్రమే ఉపయోగించాలని వారు తెలిపారు అలాగే పంచాయతీకి ప్రధానంగా అవసరమైన త్రాగునీటి సరఫరా పారిశుద్ధ్యం రోడ్లు డ్రైనేజీ కాలువల మరమ్మత్తులు డ్రైనేజీ కాలువల మరమ్మత్తులు నూతన రోడ్లు డ్రైనేజీ కాలువల ఏర్పాట్లు తదితర పనులకు సంబంధించి కేటాయించిన నిధులను ఖర్చు చేయాలని వారు తెలిపారు అలాగే విద్యుత్తు బిల్లులు చెల్లింపు చిల్లర ఖర్చులు కంప్యూటర్ సర్వీసులకు సంబంధించిన పనులు చేయించుకోవాలన్నారు అప్పుడే అందుకు సంబంధించిన బిల్లులను అందజేసినట్లయితే ఆ నిధులను పొందవచ్చు అన్నారు లేనియెడల బిల్లుల చెల్లింపు జరగదని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు సచివాలయ డిజిటల్ సహాయకులు సర్పంచులు ఉన్నారు

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణకు వేలాదిగా తరలివచ్చి విజయవంతం చేయండి.**

**వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కనుపూరు జగదీష్.**



**చిట్టమూరు మేజర్ న్యూస్** హక్కుల సారధి,పీడితుల దిక్సూచి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారీ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి వేలాదిగా తరలివచ్చి జయప్రదం చేయాలని వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి కనుపూరు జగదీష్ కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అంబేద్కర్ విగ్రహ నిర్మాణం పూర్తి కావడంతో ఈనెల 19న విజయవాడలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు.బుధవారం చిట్టమూరు మండలంలో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200ఎకరాలలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం అన్ని హంగులతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దిందన్నారు.అంబేద్కర్ రాజ్యాంగ సేవలు మరువలేనివన్న ఆయన హక్కులు కల్పించిన ఆదర్శమూర్తి అన్నారు. పేద,బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా విగ్రహావిష్కరణ అభినందనీయమన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ మైనార్టీ సామాజిక వర్గాలపై అసూయతో దళితులుగా ఎవరు పుట్టాలని కోరుకుంటారని,బీసీల తోకలు కట్ చేస్తా,తోలు తీస్తానని గతంలో చంద్రబాబు నాయుడు అవమానించిన వ్యాఖ్యలను గుర్తు చేస్తూ విమర్శించారు. అంబేద్కర్ అందరివాడుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని సామాజిక వర్గాలకు న్యాయం,సామాజిక సాధికారత కల్పించారన్నారు. రాష్ట్ర నలుమూలల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చి అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# వచ్చే ఏడాది ఏటి పండుగలో అన్ని వసతులు

**- జనసేన జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి.**



**నెల్లూరు మేజర్ న్యూస్:** నెల్లూరు పెన్నా నదిలో ప్రతి సంవత్సరం ఆనవాయితీగా నిర్వహిస్తున్న ఏటి పండుగలో వచ్చే ఏడాది జనసేన, టీడీపీ ఉమ్మడి ప్రభుత్వంలో అన్ని వసతులు ఏర్పాటు చేస్తామని జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్‌రెడ్డి తెలిపారు. బుధవారం పినాకినీ నది తీరాన జరుగుతున్న గొబ్బెమ్మల పండుగలో ఆయన జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబులతో కలిసి పర్యటించారు.ముందుగా అక్కడికి చేరుకున్న యువతకు వారు గాలిపటాలు పంపిణీ చేశారు. అనంతరం వారితో కలిసి గాలిపటాలు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగేళ్ల నుంచి కేవలం ఈ గొబ్బెమ్మల పండుగ కేవలం వైసీపీ పండుగగానే నిర్వహిస్తున్నారన్నారు. వచ్చే సంవత్సరం తమ ప్రభుత్వం అధికారంలోకి రావడం తథ్యమని, ఈ సారి నుంచి అన్ని వసతులు కల్పించి ఈ పండుగను ఘనంగా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, జనసేన నేతలు షేక్ కంతర్, అజయ్ బాబు , పవన్ యాదవ్ , అనుదీప్ రెడ్డి , శ్రీను ముదిరాజ్, భీమయ్య, జగదీష్ రెడ్డి , ప్రతాప్ , తదితరులు పాల్గొన్నారు.

# అనంతరాయునిపనిలో అయోధ్యశ్రీరాముని అక్షింతలకు ఘనస్వాగతం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అయోధ్యలోని శ్రీరాముని అక్షింతలు బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అనంతరాయునిపని కాలనీకి చేరాయి. ఈ అక్షింతలతో వచ్చిన సమూహానికి పలువురు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. జనవరి22వతేదీన ఆయోధ్యలో ప్రతిష్టకానున్న హిందువుల చిరకాలకోరిక అయోధ్య శ్రీరామ మందిరంనుండి అక్షింతలు పూజలనంతరం దేశంలోని అన్ని ప్రాంతాలకు పంపుతుండగా ఈక్రమంలో అనంతరాయునిపనికి కూడా చేరుకున్నాయి. గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికి రామకీర్తనలతో జైశ్రీరామ్ నినాదాలతో ఊరేగింపు జరిపి అక్షింతలను రామాలయంకు చేర్చారు. ఈ అక్షింతలను ఇంటింటికి అందజేయనున్నారు. ఈకార్యక్రమంలో విశ్వహిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షుడు సోమవరపు యానాదిరెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి,అయోధ్యతీర్థట్రస్ట్ సభ్యులు, కాలనీవాసులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

## చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపిన చెందేటి సుజాత

**టిడిపి పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొంటున్న సుజాతమ్మ.**

**మహిళలు చంద్రబాబు నాయుడుకు మద్దతుగా ఉంటారు.**

**నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడే విధంగా మేము కృషి చేస్తాం.**

**యువ నాయకులు నారా లోకేష్ నాయకత్వంలో పనిచేయటం సంతోషంగా ఉంది**





**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు తిరుపతి జిల్లా టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు చెందేటి సుజాత సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సంక్రాంతి పండుగకు తన స్వగ్రామమైన నారావారిపల్లెకు విచ్చేసిన చంద్రబాబు నాయుడును చెందేటి సుజాత మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె చంద్రబాబు నాయుడు కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రాబోవు 2024లో సూళ్లూరుపేట నియోజకవర్గం లో తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలాడిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. మహిళలు తెలుగుదేశం పార్టీకి ఎక్కువ మద్దతు తెలుపుతున్నారని ఆమె తెలిపారు. యువ నాయకులు నారా లోకేష్ ఆధ్వర్యంలో రాజకీయాలలో చురుగ్గా యువత పాల్గొనడం జరుగుతుందని ఆమె అన్నారు. రాబోవు ఎన్నికలలో పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేస్తామని ఆమె తెలిపారు.

## యంగ్ లైన్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు.

**బోగోలు మేజర్ న్యూస్:-** బోగోలు మండలం విశ్వనాథరావుపేటలో సంక్రాంతి పండుగ సందర్భంగా యంగ్ లైన్స్ కమిటీ వారి ఆధ్వర్యంలో పిల్లలకు ,పెద్దలకు ఆటల పోటీలను మూడు రోజులు పాటు నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ గండూరి మంజుల, రైల్వే ,సి, టి, ఐ విశ్రాంతి ఉద్యోగి రామయ్య, రైల్వే బుకింగ్ విశ్రాంతి ఉద్యోగి చీప్ సత్యం, గండూరి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ హెచ్ కృష్ణ పాల్గొని గెలుపొందిన వారికి బహుమతుల్ని అందజేసి వారు మాట్లాడుతూ విశ్వనాథరావుపేటలో యంగ్ లైన్స్ కమిటీహో1969 స్థాపించినప్పటి నుండిహోసంక్రాంతి పండుగ రోజున పిల్లలకు పెద్దలకు ఫుట్బాల్ క్రికెట్ క్రీడలను జరుపుతున్నారని, పండుగ అంటే యంగ్లైన్స్ కమిటీ వారు నిర్వహించే ఆటల పోటీలే అని,బిట్రగుంటలో పుట్టి సుధీర ప్రాంతాలలో ఉద్యోగహోవెళ్లి స్థిరపడి వారు ప్రతి సంవత్సరం సంక్రాంతికి పండుగ రోజున బిట్రగుంటకు వచ్చిహోఆటల పోటీలలో పోటీలలో పాల్గొనడం బిట్రగుంట ప్రాంత ప్రజలకు ఎంతో ఆనందంగా ఉంటుందనిహో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యంగ్ లైన్స్ కమిటీ సభ్యులు పెండ్లి వెంకటేశ్వర్లు, పాశం సాగర్ ,పెండ్లి రాజేష్, పేట శ్రీధర్, సుబ్బారావు, మాల్యాద్రి, యంగ్ లైన్స్ కమిటీ, సభ్యులు, గ్రామస్తులు ,యువకులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగనన్నను,నన్ను ఆశీర్వదించండి- ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య







**స్వర్ణముఖి నదికి సంక్రాంతి శోభ.**

**ప్రజలలో హుషారు నింపిన ఏటి పండగ.**

**జబర్దస్త్ నటుల రాకతో యువతలో పూనకాలు**

**తిరుపతి జిల్లా నాయుడుపేట సూర్య మేజర్ న్యూస్** రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమం రెండుకళ్ళుగా పరిపాలన సాగించి ప్రజల మన్ననలు అందుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని, సూళ్లూరుపేట ఎమ్మెల్యేగా తనను రానున్న ఎన్నికల్లో ఆశీర్వదించి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కోరారు. బుధవారం సాయంత్రం కూడా గత నాలుగు సంవత్సరములుగా ఎంతో హుషారుగా నాయుడుపేట వద్ద గల స్వర్ణముఖి నదిలో సంక్రాంతి పర్వదిన శుభ సందర్భంగా పురస్కరించుకొని నిర్వహిస్తున్న ఏటి పండుగ ఈ సంవత్సరం కూడా హుషారుగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య చేతుల మీదుగా నిన్నటి దినం ప్రారంభమైన ఏటి పండుగ రెండవ రోజు ఈటీవీ జబర్దస్త్ ప్రోగ్రామ్ నటీనటులు రావడంతో బుధవారం నాడు ఏటి పండగలో కొత్త జోష్ నింపిందని చెప్పవచ్చు. పిల్లలు పెద్దలతో పాటు సకుటుంబ సమేతంగా సాయంత్రం నాలుగు గంటల నుండి నాయుడుపేట పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలు ఏటి వద్దకు చేరుకోవడం మొదలైంది. నాయుడుపేట మున్సిపల్ శాఖ ఏటి వద్ద ప్రజలకు అవసరమైన వివిధ రకాల ఏర్పాట్లను నిర్వహించడం పట్ల సందర్శకులు తమ ఆనందాన్ని వ్యక్తపరుస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టాలని అన్నారు. సంక్షేమ సారధిగా,అభివృద్ధి ప్రదాతగా పరిపాలన సాగిస్తున్న జగన్మోహన్ రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని పిలుపునిచ్చారు. అంగరంగ వైభవంగా ఏటి పండుగ నిర్వహిస్తున్న నాయుడుపేట మున్సిపాలిటీ పాలకవర్గాన్ని, అధికారులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎన్డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం రెడ్డి,సీనియర్ వైసీపీ నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ కటకం దీపిక, వైస్ చైర్మన్ జలదంకి వెంకటకృష్ణారెడ్డి, మున్సిపల్ కమిషనర్ వి శ్రీనివాసరావు, కౌన్సిలర్లు దారా రవి, కావేరిపాకం అశోక్ కుమార్, షేక్ షబ్బీర్ ,చదలవాడ కుమార్, సూళ్లూరుపేట ఎంపీపీఅనిల్ రెడ్డి, మాజీ ఎన్ టి సి బి డైరెక్టర్ కలికి మాధవరెడ్డి,ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు మావులపాటి మహేష్, శ్రీ పోలేరమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గంధవల్లి సిద్దయ్య, వైసిపి మహిళా రాష్ట్ర కార్యదర్శి ఈదారత్నశ్రీ, మాజీ ఏఎంసీ డైరెక్టర్ నాగిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,పాదర్తి హరినాద్ రెడ్డి, వైసిపి నాయకులు బైనా మల్లికార్జున్ రెడ్డి, అన్నమేడు చంద్రారెడ్డి,షేక్ రహంతుల్లా,చేవూరు చెంగయ్య, చెందేటి వెంకటేశ్వర్లు,పేర్నాటి రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# ఆంధ్రాబ్యాంక్ ఏటీఎం ప్రారంభించిన రీజనల్ మేనేజర్.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):** నాయుడుపేట పట్టణంలోని ఆంధ్ర బ్యాంకు వద్ద బుధవారం నాడు ఆంధ్ర బ్యాంక్ రీజనల్ మేనేజర్ కిల్లి జోగారావు చేతుల మీదుగా ఏటీఎంను ప్రారంభించారు. ఈ సందర్భంగా రీజనల్ మేనేజర్ జోగారావు మాట్లాడుతూ ఖాతాదారులకు మెరుగైన సత్వర సేవలను అందించాలనే లక్ష్యంతో పట్టణంలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ విధానమైన నగదు రహిత లావాదేవీలకు అనుకూలమైన విధంగా ఏటీఎం ను ప్రారంభించడం జరిగిందని ఖాతాదారుల సమస్యల సత్వర పరిష్కారమే తమ ముఖ్య ఉద్దేశమని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా నాయుడుపేట ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఖాతాదారులకు అవసరమైన వివిధ రకాల సేవలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకున్నామని, ఈ చర్యలకు తమ సిబ్బంది కూడా ఎంతో సహకరిస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తం చేశారు. ఖాతాదారులకు అవసరమైన వివిధ రకాలైన వ్యవసాయ రుణాలు బంగారంపై తాకట్టు రుణాలు మొదలగు రుణాలను అతి తక్కువ వడ్డీతో సత్వరం మంజూరు చేస్తున్నామని, అదే అదే విధంగా ఖాతాదారులకు ఇంకా ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకువచ్చిన యెడల సత్వరం పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఖాతాదారుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ఏటీఎం సెంటర్లను ప్రారంభించాలనే ఉద్దేశంతో మొదటగా తమ బ్యాంకుకు దగ్గరలో ఏటీఎం సెంటర్ ను ప్రారంభిస్తున్నామని త్వరలో అవసరమైన మేరకు పట్టణంలో ఇంకా ఏటీఎం సెంటర్లను ప్రారంభిస్తామని బ్యాంకు మేనేజర్ రంజిత్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నాయుడుపేట పట్టణంలోని విక్రమ్ జూనియర్ కాలేజ్ కరస్పాండెంట్ నాగేశ్వరరావు, ప్రముఖ వ్యాపారస్తుడు మెంట రమణయ్య, గాలి రమేష్ నాయుడు ల చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్ర బ్యాంక్ రీజనల్ మేనేజర్ కిల్లి జోగారావు, చంద్రశేఖర్, నాయుడుపేట ఆంధ్ర బ్యాంక్ మేనేజర్ రంజిత్ కుమార్ మరియు బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో విససిత్ భారత్ సంకల్పయాత్ర

**ఉదయగిరిమేజర్ న్యూస్.** మండలంలోని జి.చెరువుపల్లి, జి.చెర్లోపల్లి గ్రామాల్లో బుధవారం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర గ్రామ సభ జరిగింది. ఈసందర్భంగా ఎంపీడీవో డీ.ఈశ్వరమ్మ పాల్గొని మాట్లాడుతూ సంకల్ప యాత్ర కార్యక్రమం ద్వారా పేదప్రజల జీవనప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. కేంద్ర ప్రభుత్వ పదకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. మహిళల జీవన ప్రమాణాలు మెరుగు పర్చేందుకు కోట్లాది రూపాయలు వివిధ పథకాలకోసం ఖర్చుచేస్తున్నదన్నారు. అనంతరం ప్రతిజ్ఞ చేయించి, పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు టి.శ్రీని వాసులు, వినీత, తేజశ్వినీ, ఖాజారం తుల్లా, తదితరులు పాల్గొన్నారు.

# న్యాయమైన కోర్కెలు ఆమోదించాలి

## -37వరోజుకు చేరిన అంగన్‌వాడీల సమ్మె

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** అంగన్‌వాడీల న్యాయమైన కోర్నెలను ఆమోదించాలని, తమ డిమాండ్లను సాధించేంతవరకు తమ పోరాటం ఆగబోదని యూనియన్ నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ వర్కర్స్ అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో డిమాండ్ల సాధనకోసం గతనెల12వతేదీనుండి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విధులకు హాజరుకాకుండా ప్రారంభించిన నిరవధిక సమ్మె బుధవారానికి 37వరోజుకు చేరుకొని కొనసాగుతోంది. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులంతా ఇందులో భాగంగా ఆత్మకూరులోని ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన కార్యక్రమం నిర్వహించారు.అంగన్‌వాడీ వర్కర్స్‌అండ్‌హెల్పర్స్ యూనియన్ ఆత్మకూరు ప్రాజెక్టు కమిటీ ప్రధానకార్యదర్శి పి.రాధ, ఈసమ్మెకు సంఘీభావంగా పాల్గొన్న సిఐటియు, కౌలురైతుసంఘ , విద్యుత్ ఉద్యోగులసంఘ, సిపిఎం నాయకులు ప్రసంగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు 37రోజులుగా సమ్మె చేస్తున్నారని, అయినా ప్రభుత్వం సమస్యలు పరిష్కరించకుండా సచివాలయ ఉద్యోగులు, వాలెంటీర్ల ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల తాళాలు పగులగొట్టి నిర్వహించాలని ఆదేశించడం , ఎస్మాచట్టం ప్రయోగించడం, షోకాజ్‌నోటీసులు జారీచేయడం తదితర విదాలుగా ఉద్యమాన్ని అణచివేయబూనడం దుర్మార్గమని వారు తీవ్రంగా విమర్శించారు. పూర్తిసమయం కేటాయించి ప్రభుత్వం సూచించిన నియమావళిమేరకు విధులు నిర్వహిస్తున్నా తమకు కనీసవేతనాలిచ్చే అంశం మాత్రం పట్టించుకోవడం లేదని యూనియన్ ప్రాజెక్టుకమిటీ కార్యదర్శి రాధ పేర్కొన్నారు. రాష్ట్రంలో అంగన్‌వాడీలందరికీ సుప్రీమ్‌కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యుటి అమలుచేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ 5లక్షలు ఇవ్వాలని,



వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలని, మినీసెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలని, మినీవర్కర్లకు ప్రమోషన్ ఇవ్వాలని, హెల్పర్ల ప్రమోషన్లకు వయోపరిమితి 50సంవత్సరాలకు పెంచాలని, రాజకీయజోక్యం అరికట్టాలని, ఎఫ్ఆర్ఎస్‌ను రద్దుచేయాలని, వేతనంతోకూడిన మెడికల్‌లీవ్ సౌకర్యం కల్పించాలని, రిటైర్మెంట్ వయసు 62సంవత్సరాలకు పెంచాలని, గౌరవవేతనాన్ని సిపిఎంఎస్ నుండి తొలగించాలని, అన్ని సంక్షేమపథకాలు అమలుచేయాలని, లబ్దిదారులకు నాణ్యమైన ఆహారాన్ని సరఫరాచేయాలని, ప్రీస్కూల్‌లను బలోపేతం చేయాలన్న డిమాండ్ల సాధనకోసం అంచెలంచెల పోరాటాన్ని తమ యూనియన్ నిర్ణయించిన అనంతరం సమ్మె చేస్తున్నామని రాధ పేర్కొన్నారు. తమ కోర్కెలను ఆమోదించేంతవరకు నిరవధిక సమ్మెకొనసాగిస్తామని రాధ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సెక్టారు లీడర్లు కె.రమణమ్మ, ఆర్.సుప్రజ,కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, ఎస్. విజయమ్మ, ఏ.మస్తానమ్మ, పి.పద్మావతి, జి.శ్రీదేవి, విజయమ్మ, రూతమ్మ, వెంకటరమణమ్మ, విజయభారతి, భాగ్యలక్ష్మి, ఆత్మకూరు, ఏఎస్‌పేట,సంగం,చేజర్ల మండలాలలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు తరలిరావాలి -వైసిపినేతలు



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** విజయవాడలోని స్వరాజ్‌మైదానంలో ఈనెల19వతేదీన ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఏర్పాటుచేయనున్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కాంస్యవిగ్రహ ప్రతిష్ట, స్మృతివనం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ప్రజలు విరివిగా తరలిరావాలని ఆత్మకూరు వైసిపి నాయకులు కోరారు. బుధవారం ఆత్మకూరులోని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. 20ఎకరాల్లో 400కోట్ల రూపాయలవ్యయంతో 125అడుగుల అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేసి ఆవిష్కరించనున్నారని వారు తెలిపారు. దేశంలో కనీవినీ ఎరుగని రీతిలో అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుచేయనున్నారన్నారు. విగ్రహంతోపాటు 3వేలమంది కూర్చునే మల్టీకన్వెన్షన్‌హాల్, ఓపెన్‌థియేటర్, లైబ్రరి, ధ్యానమందిరం, గ్రీనరీ ఏర్పాటు చేయనున్నారని, ఈకార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రత్యేక బస్సులు కూడా ఏర్పాటు చేయనున్నామని, జనాలు విరివిగా తరనలిరావాలని వారు పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకటరమణమ్మ, మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, మున్సిపల్ వైస్‌చైర్మెన్లు డాక్టర్ కె.వి.శ్రావణ్‌కుమార్‌రెడ్డి, సర్దార్, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి, వైసిపి యువజనవిభాగం జిల్లా ప్రధానకార్యదర్శి నోటి వినయ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర సంయుక్తకార్యదర్శి అంద్రా రాజశేఖర్‌రెడ్డి, వైసిపి నాయకులు కొండా వెంకటేశ్వర్లు, కోర్శిపాటి హరికిషోర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## .ప్రణాళికాబద్ధమైన కార్యాచరణతోనే గ్రామీణాభివృద్ధి సాధ్యం -ఎంపిడివో




**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రణాళికాబద్ధమైన కార్యాలచరణతోనే గ్రామీణాబివృద్ధి సాధ్యమవుతుందని ఆత్మకూరు ఎంపిడివో పి.ఐజాక్‌ప్రవీణ్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో 2024-25 సంవత్సర గ్రామపంచాయతీల అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించి శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈసమావేశంలో ఎండివో ఐజాక్‌ప్రవీణ్ మాట్లాడుతూ గ్రామాలను అభివృద్ధిపరిచేందుకు తగిన ప్రణాళికలు ఆవశ్యకమని, అందులో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పంచాయతీల్లోని ఆదాయవనరులు, ప్రభుత్వం నుండి మంజూరవుతున్న నిధులను బట్టి గ్రామావసరాలను గుర్తించి తదనుగుణంగా పనులు చేపట్టాలని ఆయన సూచించారు. ప్రాధాన్యతాక్రమంలో పనులు చేపట్టాలన్నారు. ప్రజావసరాలు తీర్చేలా, సమస్యలు పరిష్కరించేలా ముందస్తు ప్రణాళికలు రూపొందించుకొని తగిన ఆమోదం పొంది పనులు చేపట్టి గ్రామాలను అభివృద్ధిపరచాలని ఐజాక్‌ప్రవీణ్ కోరారు. మండల విస్తరణాధికారిణి టి.ఉషారాణి మాట్లాడుతూ జిసిడిపి(గ్రామపంచాయతీ డెవలప్‌మెంట్ ప్లాన్) రూపొందించాల్సిన ఆవశ్యకత, రూపొందించే విధానం, సర్పంచ్‌లు, కార్యదర్శుల పాత్ర, బాధ్యత గురించి వివరించారు. ట్రైనర్లు శ్రీను, వేణులు జిపిడిపి గురించి శిక్షణనిచ్చారు. ఈకార్యక్రమంలో మండలంలో సర్పంచ్‌లు, కార్యదర్శులు, డిజిటల్‌అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలి -అంగన్‌వాడీకేంద్రాలను తెరిపించా-ప్రజలకు సేవలందించాలి

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీల న్యాయమైన కోర్కెలు ఆమోదించాలని, అంగన్‌వాడీ కేంద్రాలను తెరిపించాలని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు సేవలందించేలా చర్యలు తీసుకోవాలని కులవివక్షవ్యతిరేకపోరాటసమితి జిల్లా ఉపాధ్యక్షుడు ఆత్మకూరు నాగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. 37రోజులుగా అంగన్‌వాడీలు నిరవధిక సమ్మెచేస్తుండగా నాగయ్య బుధవారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని వెంకట్రావుపల్లి గిరిజనకాలనీని సందర్శించారు. అక్కడి ప్రజలతో మాట్లాడారు. వారికి అంగన్‌వాడీ సేవలు లభించనందున పడుతున్న ఇబ్బందులను తెలుసుకున్నారు. ఈసందర్భంగా నాగయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అంగన్‌వాడీల సమ్మెపట్ల కక్షసాధింపుకు పూనుకోవడం సబబుకాదని, వారి న్యాయమైన కోర్కెలు ఆమోదించాలని, వేతనాలు పెంచాలని, వారి సమ్మె పరిష్కరింపజేయాలని, గర్భిణిలు, బాలింతలు, చిన్నారులకు వెంటనే



పౌష్టికాహారం తదితర సేవలందేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే 37రోజులుగా వారు అంగన్‌వాడీ సేవలకు దూరమయ్యారని , ఎస్‌సి, ఎస్టీ, మైనారిటీ, ఇతర పేదలు ఇబ్బందిపడుతున్నారని, ఈవిషయాన్ని ప్రభుత్వం గమనించాలని, ప్రత్యామ్నాయం అంటూ దుర్మార్గపు ఆలోచనలు చేయకుండా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని నాగయ్య డిమాండ్ చేశారు.

## డివైఎఫ్‌ఐ ఆటలపోటీల్లో విజేతలకు డాక్టర్ షకీలా బహుమతీప్రధానం

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరులో సంక్రాంతి సందర్భంగా డివైఎఫ్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటలపోటీలు బుధవారంతో ముగియగా ఈపోటీల్లో విజేతలకు బహుమతీప్రధానం గావించారు. ప్రతిఏటి సంక్రాంతి పోటీలు నిర్వహించే డివైఎఫ్‌ఐ ఈదపాకూడా నిర్వహించగా యువపారిశ్రామికవేత్త, బివిఎస్ఆర్‌చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ బొమ్మిరెడ్డి తారక్‌నాథ్‌రెడ్డి ప్రారంభించిన విషయం తెల్పిందే. కాగా బుధవారం ముగింపుసభలో అతిధిగా బిఎస్ఆర్‌హాస్పిటల్ నిర్వాహకురాలు డాక్టర్ ఏ.షకీలా హాజరుకాగా ఆమె చేతులమీదుగా విజేతలకు బహుమతీప్రధానం గావించారు. ఈసందర్భంగా డాక్టర్ షకీలా ప్రసంగిస్తూ ఆటలు,క్రీడలు యువతకు, విద్యార్థులకు బహుళప్రయోజనకరమని, సంక్రాంతి సందర్భంగా



యువతకు ఆటలపోటీలు నిర్వహించాలన్న తలంపు అత్యంత శ్లాఘనీయమని, నిర్వాహకులైన డివైఎఫ్‌ఐ ప్రతినిధులు అభినందనీయులని పేర్కొన్నారు. సంక్రాంతి సందర్భంగా యువత చెడుమార్గాలవైపు వెళ్ళకుండేలా 40సంవత్సరాలుగా ఆత్మకూరులో సంక్రాంతి ఆటలపోటీలు నిర్వహిస్తున్న డివైఎఫ్‌ఐ ఆశయం, సంకల్పం హర్షదాయకమని డాక్టర్ షకీలా పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో డివైఎఫ్‌ఐ మండల కార్యదర్శి నందా శ్రీనివాసులు, సిపిఎం పట్టణ కార్యదర్శి కె.డేవిడ్‌రాజు, సిఐటియు జిల్లా నాయకులు జి.వి.శివప్రసాద్, కౌలురైతుసంఘ జిల్లా నాయకుడు లక్ష్మిపతి, జెపిపి నాయకులు హెచ్.హరికృష్ణ, ఎస్.మురళీకృష్ణ, రెడ్‌క్రాస్‌సొసైటి చైర్మెన్ మొహ్మద్‌సాధిక్‌హుస్సేన్, డివైఎఫ్‌ఐ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ అభ్యర్థులకు ఇంటర్వ్యూలు రేపే -సిడిపివో సునీలత

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్‌వాడీల ఖాళీపోస్టుల భర్తీకిగాను దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల19వతేదీ శుక్రవారం స్థానిక ఆర్డీవో కార్యాలయంలో ఇంటర్వ్యూలు జరుగుతాయని స్థానిక ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. ఆత్మకూరు ప్రాజెక్టుపరిధిలోని ఆత్మకూరు మండలం చెర్లోయడవల్లి అంగన్‌వాడీ కేంద్రంలో ఒక కార్యకర్త పోస్టు, సంగం మండలం వీర్లగుడిపాడు, చేజర్ల మండలం నెర్నూరు, చేజర్లకండ్రిక, ఆత్మకూరు మండలం కరటంపాడు మెయిన్, నువ్వురుపాడు ఎస్‌సికాలనీ, సంగం మండలం జెండాదిబ్బ ఎస్‌టి, జంగాలదొరువు, చేజర్ల మండలం చేజర్ల-1 అంగన్‌వాడీ కేంద్రాల్లో సహాయకుల పోస్టులు ఖాళీలుండగా గత నెల19వతేదీలోగా దరఖాస్తులు చేసుకునేలా నోటిఫికేషన్ జారీచేయడగా



పలువురు అభ్యర్థులు దరఖాస్తులు చేశారన్నారు. వారికి ఇటీవల కాల్‌లెటర్స్ కూడా అందజేశామని సునీలత పేర్కొన్నారు. దరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులందరూ ఈనెల19వతేదీన ఆత్మకూరు ఆర్డీవో కార్యాలయంలో ఉదయం 10గంటలకు జరుగనున్న ఇంటర్వ్యూలకు హాజరుకావాలని సునీలత కోరారు.

## నేడు ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలను జయప్రదం చేయండి..

**టిడిపి మండల అధ్యక్షులు.**

**గుండ్లపల్లి శ్రీనివాసు లు యాదవ్..**

**టిడిపిజిల్లా మాజీ కార్యదర్శి. బాణా శ్రీనివాసులు రెడ్డి..**



**సంగం.మేజర్ న్యూస్.** ఈనెల 18వ తేదీ అనగా గురువారం ఉదయం 10 గంటలకు సంగం ఎన్టీఆర్ జంక్షన్. సెంటర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు నిర్వహిస్తున్నందున కార్యకర్తలు, నాయకులు అభిమానులు భారీగా తరలివచ్చి పై కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సంఘం మండల టిడిపి అధ్యక్షులు గుండ్లపల్లి శ్రీనివాస్ యాదవ్, టిడిపి జిల్లా మాజీ కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి పేర్కొన్నారు..

ఈ సందర్భంగా మంగళవారం వారు మాట్లాడుతూ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకల సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించబడునని ఆయన తెలిపారు. ఎన్టీఆర్ జంక్షన్ వద్ద భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని, టిడిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## సక్సెస్ మంత్రం..మేరుగ మురళీ సొంతం.

**గెలుపు ఖాయం.కష్టపడి పని చేస్తాం:పెళ్లూరు కరుణాకర్ రెడ్డి,దువ్వూరు సురేంద్ర రెడ్డి.**



**చిట్టమూరు మేజర్ న్యూస్** 2014 ఎన్నికల తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో వైకాపా ఖాళీ అయిందన్న విమర్శలకు ధీటుగా గడపగడపకు కార్యక్రమంతో నాయకులు,కార్యకర్తలలో భరోసా నింపి,పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చి, తిరుగులేని నేతగా ఎదిగిన మురళీధర్ సక్సెస్ కు మారుపేరని చిట్టమూరు మండలం అరవపాలెం సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు దువ్వూరు సురేంద్ర రెడ్డిలు అన్నారు. వైకాపా గూడూరు అభ్యర్థిగా మురళీధర్ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై బుధవారం గూడూరులోని ఆయన నివాసంలో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి, మేరుగ మాట అగ్నిపర్వతం, మనసు మంచు పర్వతమన్న వారు మురళీధర్ సక్సెస్ మంత్రంతో,జగనన్న నమ్మిన నాయకుడి గెలుపు ఖాయమన్నారు.2024 ఎన్నికల్లో మరింత కష్టపడి పని చేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు.


# సక్సెస్ మంత్రం..మేరుగ మురళీ సొంతం.

**గెలుపు ఖాయం.కష్టపడి పని చేస్తాం:పెళ్లూరు కరుణాకర్ రెడ్డి,దువ్వూరు సురేంద్ర రెడ్డి.**




**చిట్టమూరు మేజర్ న్యూస్**2014 ఎన్నికల తరువాత చోటు చేసుకున్న పరిణామాలతో వైకాపా ఖాళీ అయిందన్న విమర్శలకు ధీటుగా గడపగడపకు కార్యక్రమంతో నాయకులు,కార్యకర్తలలో భరోసా నింపి,పార్టీకి అఖండ విజయాన్ని చేకూర్చి, తిరుగులేని నేతగా ఎదిగిన మురళీధర్ సక్సెస్ కు మారుపేరని చిట్టమూరు మండలం అరవపాలెం సచివాలయ కన్వీనర్ పెళ్లూరు కరుణాకర్ రెడ్డి,వైకాపా సీనియర్ నాయకులు దువ్వూరు సురేంద్ర రెడ్డిలు అన్నారు. వైకాపా గూడూరు అభ్యర్థిగా మురళీధర్ అభ్యర్థిత్వం ఖరారు కావడంపై బుధవారం గూడూరులోని ఆయన నివాసంలో కలుసుకుని పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో సన్మానించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అధినాయకుడు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసి, మేరుగ మాట అగ్నిపర్వతం, మనసు మంచు పర్వతమన్న వారు మురళీధర్ సక్సెస్ మంత్రంతో,జగనన్న నమ్మిన నాయకుడి గెలుపు ఖాయమన్నారు.2024 ఎన్నికల్లో మరింత కష్టపడి పని చేస్తామని మేజర్ న్యూస్ కు తెలిపారు.

# అభివృద్ధి చెందిన భారతదేశమే భాజపా లక్ష్యం.

**వికసిత భారత్ సంకల్ప యాత్రలో భాజపా నాయకులు.**



**ముత్తుకూరు, జనవరి 17 (మేజర్ న్యూస్)** అభివృద్ధి చెందిన భారతదేశమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పని చేస్తుందని భారతీయ జనతా పార్టీ నాయకులు అన్నారు. బుధవారం పంటపాలెం, నారికేళ్ళపల్లి గ్రామాల్లో వికసిత భారత్ సంకల్ప యాత్ర జరిగింది. ఆయా గ్రామాల సర్పంచులు ఆలపాక శ్రీనివాసులు, ప్రభుత్వ శాఖల అధికారులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో మండల భాజపా అధ్యక్షులు వేల్లపాలెం సంపత్ రెడ్డి, మరి కొంతమంది నాయకులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను పంచిపెట్టారు. అదేవిధంగా స్క్రీన్ పై ప్రభుత్వ పథకాలు వివరిస్తూ సమగ్రంగా వివరించినారు. వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మంచిని తెలియపరిచారు. ఏ పథకాలు ప్రజలకు ఇస్తున్నామని అనే విషయాన్ని కూడా స్పష్టంగా చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల నిర్లక్ష్యం

**- స్టేడియంలో కి మురుగు**



**గూడూరు, మేజర్‌న్యూస్** ప్రభుత్వ ఆసుపత్రి అధికారుల, నిర్మాణంలో ఉన్నగుత్తేదారుల నిర్లక్ష్యంతో ప్రభుత్వ క్రీడా ప్రాంగణం మురుకి కూపంగా మారుతోందని ఆవేదన చెందుతున్నారు. క్రీడా ప్రాంగణంలో నిత్యం చిన్నారులు ఆటలు, పలు క్రీడలకు శిక్షణ కార్యక్రమాలు ఉదయం సాయంత్రం సమయాల్లో నడిచేందుకు పదుల సంఖ్యలో వాకర్స్ నిత్యం వస్తుంటారు. అయితే ప్రభుత్వ ఆసుపత్రి వైపున మురికి నీరు క్రీడా ప్రాంగణంలోకి వస్తున్నట్లు ఫిర్యాదు చేసినా పటట్ఇంచు కోక పోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డయాలసిస్ కేంద్రం పక్కన కొత్త భవనం నిర్మాణంలో వస్తున్న నీళ్లు, స్టేడియంలోకి వదులుతున్నారు. అదే విధంగా మర్చురీ నుంచి వ్యర్థ జలాలు, ఆసుపత్రి నుంచి వచ్చే వ్యర్థ జలాలు కూడ స్టేడియంలో వస్తున్నట్లు పేర్కొంటున్నారు. సూపరింటెండెంట్‌ను అడిగినా సమాధానం లేదని తెలియచేస్తున్నారు. సంక్రాంతి క్రీడా పోటీల్లో ఉన్న వాళ్లు శుభ్రం చేసుకునే పనిలో పడగా ఎట్టకేలకు ఆసుపత్రి సూపరింటెండెంట్, పారిశుధ్య సిబ్బందిని అక్కడకి పంపించి శుభ్రం చేయించారు. గూడూరు ఆర్డీఓ అయినా స్పందించి ప్రభుత్వఆసుపత్రి లోని మురికి నీరు, సిమెంట్ కలిపిన నీటిని స్టేడియంలోకి రాకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పుల్లాయపల్లిలో ఆత్మీయ సమావేశం



**ఉదయగిరి మేజర్ న్యూస్.**మండలంలోని పుల్లాయపల్లి గ్రామంలో బుధవారం వైసీపీ నాయకులతో నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాలరెడ్డి ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని బెంగుళూరు, హైదరాబాదు తదితర ప్రాంతాల్లో ఉన్న వారు స్వగ్రామానికి రావడంతో వారిని కలిసి జరగనున్న ఎన్నికల్లో తనకు సహకరించాలని కోరారు. 2024లో మరలా వైఎస్ జగన్మోహన్రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చేజర్ల సుబ్బారెడ్డి, మండల వైసీపీ కన్వీనర్లు జీ.ఓబులరెడ్డి, సీహెచ్ సుబ్బారెడ్డి, జడ్పీ కోఆప్షన్ సభ్యులు తాజుద్దీన్, సొసైటీ అధ్యకులు కల్లూరి రమణారెడ్డి, నాయకులు కంభాల భాస్కరరెడ్డి, మూలె సుబ్బారెడ్డి కంబాల నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# 217 విధుల్లో చేరిన అంగన్వాడీలు

**ఉదయగిరి మేజర్ న్యూస్.**ఉదయగిరి ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలోని పలువురు అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు బుధవారం విధుల్లో చేరారు. ఈ సందర్భంగా సీడీపీవో పచ్చవ లావణ్య మాట్లాడుతూ ఉదయగిరి ప్రాజెక్టు పరిధిలోని సీతారామపురం. దుత్తలూరు, వరికుంటపాడు ఉదయగిరి మండలాల్లో 208 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయన్నారు. షోకాజ్ నోటీసులు తీసుకున్న, తీసుకొని వారు ఇప్పటివరకు 113 మంది విధుల్లో చేరి కేంద్రాలను తెరిచారన్నారు.

సూర్య

గురువారం18 జనవరి 2024

# ఏ ఎస్ పేట లో కె ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం





అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఏ ఎస్ పేట లో దర్గా సెంటర్ యువకులు ఆధ్వర్యంలో కే ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం ప్రారంభించారు ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏ ఎస్ పేట సబ్ ఇన్స్పెక్టర్ పి నరేష్,ఏ ఎస్ పేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా,ఏ ఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలానీ బాషా,దర్గా ఈవో హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు ఈ మేరకు ఎస్సై నరేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ తొలి దశను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు కలిసి మెలసి ఉండాలని,క్రీడల వల్ల యువకులు ఆరోగ్యవంతంగా ఉంటారని,యువకులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఆరోగ్యానికి చాలా అవసరమని తెలిపారు అలాగే టోర్నమెంట్లో పాల్గొనే యువకులకు కార్యనిర్వాహక సభ్యులు మంచినీటి వసతి కూర్చునేందుకు చక్కనైన ఏర్పాట్లు టోర్నమెంట్ పూర్తయ్యే వరకు చక్కగా ఏర్పాటు చేయాలని కోరారుటోర్నమెంట్ పూర్తయిన తర్వాత బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం ఉంటుందని మొదటి బహుమతిగా 30116,రెండవ బహుమతి 20116,మూడవ బహుమతి 10116 రూపాయలు నాయకుల సహకారంతో ఇవ్వడం జరుగుతుందని కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారుఏ ఎస్ పేట లో కె ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం అనుమసముద్రంపేట మేజర్ న్యూస్ మండల కేంద్రమైన ఏ ఎస్ పేట లో దర్గా సెంటర్ యువకులు ఆధ్వర్యంలో కే ఎన్ ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ను బుధవారం ప్రారంభించారు ఈ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఏ ఎస్ పేట సబ్ ఇన్స్పెక్టర్ పి నరేష్,ఏ ఎస్ పేట మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందాని బాషా,ఏ ఎస్ పేట సర్పంచ్ భర్త షేక్ జిలానీ బాషా,దర్గా ఈవో హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు ఈ మేరకు ఎస్సై నరేష్ చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి టోర్నమెంట్ తొలి దశను ప్రారంభించారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువకులు కలిసి మెలసి ఉండాలని,క్రీడల వల్ల యువకులు ఆరోగ్యవంతంగా ఉంటారని,యువకులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఆరోగ్యానికి చాలా అవసరమని తెలిపారు అలాగే టోర్నమెంట్లో పాల్గొనే యువకులకు కార్యనిర్వాహక సభ్యులు మంచినీటి వసతి కూర్చునేందుకు చక్కనైన ఏర్పాట్లు టోర్నమెంట్ పూర్తయ్యే వరకు చక్కగా ఏర్పాటు చేయాలని కోరారుటోర్నమెంట్ పూర్తయిన తర్వాత బహుమతుల ప్రధానోత్సవం కార్యక్రమం ఉంటుందని మొదటి బహుమతిగా 30116,రెండవ బహుమతి 20116,మూడవ బహుమతి 10116 రూపాయలు నాయకుల సహకారంతో ఇవ్వడం జరుగుతుందని కార్యనిర్వాహక కమిటీ సభ్యులు తెలిపారు

# తమ పొలం తమ కావాలంటున్న వృద్ధా దంపతులు

**వింజమూరు మేజర్ న్యూస్** వింజమూరు మండలంలో 6 ఎకరాల 10 సెంట్లు భూమిని సిగే చిన్న తిరుపాలు దగ్గర పసుపులేటి రమణయ్య భార్య పసుపులేటి లక్ష్మమ్మ2010లో కొనుగోలు చేసి అగ్రిమెంట్ రాయించుకున్నారు అప్పటినుండి 13 సంవత్సరాలు సాగు చేస్తున్నాము ఆన్లైన్లో అడంగల్ కోసం పాసుబుక్కు కోసం అప్లై చేశాం అయినప్పటికీ ఇటీవల రెండు నెలల నుండి తాసిల్దార్ చొప్ప రవీంద్రబాబు ఆవృద్ధదంపతులను కార్యాలయం చుట్టూ తిప్పుతూ పనిచేయకుండా ఉన్నాడు ఇటీవల మొదటి పొలం ఉన్న వ్యక్తి సిగే చిన్న తిరుపాలు ఇటీవలపాసుబుక్కులకు అప్లై చేశాడు ఈ విషయంపై బాధితులు తాసిల్దార్ చొప్పా రవీంద్ర బాబును అడగగా మీరు అప్లై చేశారు కదా అవి పోస్ట్ ద్వారా మీ ఇంటి దగ్గరికి వస్తాయి మీరు బయటకు పోండి అని తన సిబ్బందితో బయటికి పంపించారు దంపతుల తనయుడు మాట్లాడుతూ నేను ఒక వ్యవసాయ శాఖ కార్యాలయంలో సీఈఓ గా పనిచేస్తున్నాను నాకే ఇలాంటి అన్యాయం జరిగితే నేను ఎవరికి చెప్పుకోవాలి ఇప్పటికైనా ఉన్నతాధికారులు విచారణ చేసి తమ పొలం తమకు ఇప్పించాలని వారు



కోరుకుంటున్నారు .జిల్లా ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ జరిపి స్థానిక రెవెన్యూ అధికారులతో పాటు, తమ పొలాన్ని ఆక్రమంగా ఆక్రమించుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని బాధితులు తెలిపారు

## ఘనంగా వీర్లయ్య స్వామి ఉత్సవం

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**మండలంలోని తల్వాయిపాడు గ్రామం నందు ప్రతి ఏటా ఘనంగా వీర్లయ్య స్వామి ఉత్సవం గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు.ప్రతి ఏటా లాగానే ఈ సారి కూడ ఘనంగా నిర్వహించారు. కనుమ పండుగ రోజు ప్రారంభించిన ఈ ఉత్సవం 2 రోజుల పాటు నిర్వహిస్తారు.భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి స్వామి వారిని దర్శించుకున్నారు. స్థానిక సర్పంచ్ వీరకుమార్, ఏఎంసి వైస్ చైర్మన్ కట్టా బాలసుబ్రమణ్యం స్వామి వారిని దర్శించుకుని తీర్ధ ప్రసాదాలు అందుకున్నారు.గ్రామంలో ఏర్పాటు చేసిన పండరి భజన అందరిని ఆకట్టుకుంది.



## గ్రామ పంచాయితీ అభివృద్ధి ప్రణాళికల తయారీపై శిక్షణ



**ఉదయగిరిమేజర్ న్యూస్.**స్దానిక స్త్రీశక్తి భవసంలో బుధవారం మండలంలోని పంచాయతీ కార్యదర్శులు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు డిజిటల సహాయకులు,సర్పంచ్లు,ఎంపీటీసీలకురెండురోజులపాటు జరిగే శిక్షణ కార్యక్రమాన్ని ఎంపీడీవో డి.ఈశ్వరమ్మ ప్రారంభించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పంచాయితీల అభివృద్ధికి ముందస్తుగా అవసరమైన ప్రణాళికలు తయారుచేసుకుని అమలు పర్చాలన్నారు. గ్రామపంచాయితీలో సమన్వయంతో ప్రణాళికలు రూపొందించుకుని 25వ తేదిన గ్రామ సభలు నిర్వహించుకుని అప్రువల్చేసుకుని, 31వ తేదిలోపు ఆన్లైన్లో అప్లోడ్ చేయాల న్నారు. గ్రామసభలు తప్పనిసరిగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ ఎన్.మల్లిఖార్జున,ఏవో సిహెచ్. రేణుకా, ఎంసీవో గాజుల. ఇమ్రాన్ఆది తరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో సీఐ కి గాయాలు



**పెళ్లకూరు మేజర్ న్యూస్ :**రోడ్డు ప్రమాదంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గాయపడిన ఘటన మండలంలోని గుర్రపుతోట వద్ద చోటుచేసుకుంది.సమాచారం అందుకున్న స్థానిక ఎస్సై శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకొని ప్రమాదాన్ని పరశీలించారు.ఎస్సై వివరాలు మేరకు నాయుడుపేట పూతలపట్టు 71 వ జాతీయ రహదారి పై గుర్రపుతోట వద్ద కార్ బస్సు ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో గతంలో ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పని చేసిన సీఐ అక్కేస్వరావు కు గాయాలయ్యాయి. సీఐ ని చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 19 నుంచి కుల గణన

**గూడూరు, మేజర్‌న్యూస్** వెనుకబడిన తరగతుల గణనపై చర్యలు తీసుకున్నట్లు పురపాలక సంఘం కమిషనర్ వెంకటేశ్వర్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల మేరలకు ఈనెల 19 నుంచి బిసి కుల గణన చేపట్టడం జరుగుతుందన్నారు. పురపాలక సంఘం పరిధిలోని వార్డు సచివాలయ సిబ్బంది వారి పరిధిలో గరణ చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని సచివాలయాల సిబ్బంది నిర్ధేశించిన గడువు లోగా గణన పూర్తి చేయాలన్నారు.

## బాధిత కుటుంబానికి తక్షణ సాయం అందజేత



**అనుముసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని హైస్కూల్ రోడ్డు వీధికి చెందిన మల్లూరు శ్రీనివాసులు,ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.అతని కుటుంబానికి వైయస్సార్ ప్రమాద బీమా తక్షణ సహాయం కింద ప్రభుత్వం అందజేస్తున్న మొదటి విడత 10 వేల రూపాయల నగదును బాధిత కుటుంబానికి సర్పంచి షేక్. తాజ్ఉన్నిసా జిలానీ, బుధవారం అందజేశారు. అతని వెంట సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ మహేంద్ర, పాల్గొన్నారు



మేజర్ న్యూస్ కలిగిరి.కలిగిరి మండలం నాగిరెడ్డిపాలెం గ్రామంనకు చెందిన షేక్ మహమ్మద్ రఫీ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో తలకు బలమైన గాయమై, మానసిక సమస్యతో బాధపడుతూ వైద్య ఖర్చుల నిమిత్తం కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ కార్యాలయం వద్దకు వచ్చి ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకులు, కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ అధినేత శ్రీ కాకర్ల సురేష్ సహాయం కోరగా వెంటనే స్పందించిన శ్రీ కాకర్ల సురేష్ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి, తక్షణ ఆర్థిక సహాయం అందించడం జరిగినది.

## ప్రగతి ఆద్వర్యంలో అన్నదానం

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్** ప్రగతి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్ముగం 21వ వర్ధంతి” సందర్భంగా కుమారుడు “రమేష్ పూర్తి సహకారంతో 60 మంది నిరుపేద మహిళలకు అన్నదానం చేశారు. బుధవారం మద్యాహ్నిం నిర్వహించిన కార్యక్రమంలో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్, ట్రెజరర్ కాటూరు శ్రీనివాసులు, గోపి, ఆర్ఆర్ ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, శివకుమార్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు వాకాటి రామ్మోహన రావు, ప్రభాకర్(రిటైర్డ్ %ూ×%), గ్రానైట్ ప్రభాకర్, దయాకర్, రాము, కోట వెంకటేశ్వర్లు, కుమార్ నాయుడు, మల్లికార్జున, వెంకటేశ్వర్లు, నారాయణ, నాగరాజు, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సర్వీసులకు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్స్ గోదాములకు చేరివున్నాయి వెంటనే మంజూరు చేయండి



**వ్యవసాయ ట్రాన్స్ఫార్మర్స్ ,మెటీరియల్ సిద్ధంగా ఉన్నాయి**

**బిల్లింగ్ మొత్తం స్కానింగ్ ద్వారానే చేయాలి,ప్రతి నెల 7 వ తేదీ లోపలే బిల్లింగ్ పూర్తిచేయాలి**

**నెల్లూరు,మేజర్‌న్యూస్:** విద్యుత్ భవన్ లో జిల్లా పర్యవేక్షక ఇంజనీర్ వి.విజయన్ జిల్లాలోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్స్,అసిస్టెంట్ ఇంజనీర్స్ మరియు అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్స్ తో టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఈ.మాట్లాడుతూవ్యవసాయనికి సంబంధించిన సర్వీసులు మంజూరు కు సంబంధించిన ట్రాన్స్ఫార్మర్స్ గూడూరు లోని విద్యుత్ శాఖ స్టోర్ లో సిద్ధంగా ఉన్నామని ప్రతి ఒక్క ఆఫీసర్ వెంటనే ట్రాన్స్ఫార్మర్స్ ను డ్రా చేసుకుని సర్వీసు లను మంజూరు చేయాలని ఈ పక్రియ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు.జిఐఎస్ సర్వే ను వెంటనే పూర్తి చేయాలని కావలి, కలిగిరి,దగదర్తి మరియు అల్లూరు సెక్షన్స్ చాల వెనుకబడి ఉన్నాయని వారు వెంటనే పూర్తిచేయాలని తెలిపారు. వేసవిలో రికార్డు స్థాయిలో నమోదయ్యే విద్యుత్ డిమాండ్ అనుగుణంగా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. వినియోగదారుకు సంబంధించి ఎలాంటి సమస్యలున్న 1912 టోల్ ఫ్రీ నెంబర్ కి తెలియ చేయవచ్చని తెలిపారు. వినియోగదారులు సమస్యలను పరిష్కరించడంలో తొలి ప్రాధాన్యత ఇస్తానని తెలిపారు.పగటిపూట విద్యుత్ దీపాలు వెలుగుకుండా చూడాలని అధికారులకు తెలిపారు, మున్సిపాలిటీ సిబ్బందితో సమన్వయం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన ఈ పని పూర్తిచేయాలని తెలిపారు.

విద్యుత్ ప్రమాదాలు జరగకుండా వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.వినియోగదారునికి ఇచ్చే విద్యుత్ బిల్లు ఐ.ఆర్.డి.ఏ. ద్వార స్కానింగ్ చేసి బిల్లు ఇవ్వాలని, మ్యానువల్ బిల్లింగ్ ఎక్కడ జరగకూడదు అని హెచ్చరించరు. వినియోగదారునికి స్కానింగ్ ద్వార ఖచ్చితమైన రీడింగ్ తీసి బిల్లును సకాలంలో ఇవ్వడం మన సంస్థ ప్రథమ కర్తవ్యం అని తెలిపారు.బిల్లింగ్ ప్రతి నెల 7 వ తేదీ లోపలే పూర్తిచేయాలి,రేపు నెలలో 7 వ తేదీ లోపల పూర్తి చేయాలని తెలిపారు. సబ్ స్టేషన్ మెయింటనెన్స్ క్రమం తప్పకుండా ఖచ్చితంగా చేయాలని ఆదేశాలు జారీచేశారు.మరియు బిల్ స్టాప్ సర్వీసులను తనిఖీ చేయాలని తెలిపారు మరియు అగ్రికల్చర్ సర్వీసులకు ఆధార్ నెంబరు మరియు మొబైల్ నెంబర్ లింక్ చేయాలని తెలిపారు.అగ్రికల్చర్ సర్వీస్ లకు ఉచిత విద్యుత్ కింద వినియోగదారులు చెల్లించే 30 రూపాయలు రుసుమును కూడా చాలా మంది రైతులు కట్టలేదని వాటిని వెంటనే చెల్లించాలని తెలిపారు. విద్యుత్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సేఫ్టీ కిట్స్ ధరించి విద్యుత్ పనులను చేయాలని, ప్రతి ఒక్క సెక్షన్ ఆఫీసుకు సేఫ్టీ కిట్స్ ఇచ్చి ఉన్నామని తెలిపారు. సిబ్బంది ప్రమాదాల బారిన పడకుండా చూసుకోవాలని తెలిపారు.ఈ టెలి కాన్ఫరెన్స్ లో సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ మురళి , అసిస్టెంట్ ఇంజనీర్స్ కల్పన, అనిల్,నరసింహారావు పాల్గొన్నారు.

# 19 నుంచి 28 వరకు కుల గణన



## - జిల్లా కలెక్టర్ హరి నారాయణన్

**నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్)**ఈ నెల 19 నుండి 28 వరకు జరిగే కులగణన పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ యం హరి నారాయణన్ అన్నారు. బుధవారం నెల్లూరు కలెక్టర్ కార్యాలయంలో కులగణన జన్ భగీదరి, స్వతంత్ర దినోత్సవ వేడుకలు, అంగన్వాడీల సమ్మె తదితర అంశాలపై కలెక్టర్ సంభందిత అధికారులతో చర్చించారు.ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కులగణన సున్నితమైన అంశమని ,చేపట్టేటప్పుడు సిబ్బంది జ ప్రజలతో జాగ్రత్తగా, మర్యాదగా వ్యవహరించాలన్నారు. ప్రతి సచివాలయంలో కులగణన చేసే సిబ్బంది ఇంటింటికి తిరిగి ఈ కేవైసీ సేకరించాలన్నారు. కులగణన పై గతంలో శిక్షణా కార్యక్రమాలు ఇవ్వడం జరిగిందని, అయినప్పటికీ గురువారం మరొకసారి శిక్షణ ఇవ్వాలని జడ్పీ సీఈఓ కు కలెక్టర్ సూచించారు.ఈనెల 19న విజయవాడలో జరిగే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక మహా శిల్పం ఆవిష్కరణ కార్యక్రమానికి జిల్లా నుండి సుమారు 5000 మంది హాజరవుతున్నందున వారికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ హరి నారాయణన్ పిడి డిఆర్డిఎ కు సూచించారు. బస్సుల్లో బయలుదేరే వారికి రవాణా, అవసరమైన త్రాగునీరు, అల్పాహారం, భోజనం , ఏర్పాటు చేయడంతో పాటు వారిని తిరిగి గమ్యస్థానాలకు చేర్చే విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. అలాగే19వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ ప్రారంభ లైవ్ కార్యక్రమాన్ని వీక్షించేందుకు తిక్కన ప్రాంగణంలో ఏర్పాటు చేయాలన్నారు. లైవ్ కార్యక్రమం అనంతరం సామాజిక సమత సంకల్పం కార్యక్రమంలో భాగంగావ్యాసరచన పోటీల్లో ముందంజలో నిలిచిన వారికి నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని, అందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. ఈ నెల 26వ తేదీన గణతంత్ర వేడుకలను ఘనంగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని డిఆర్ఓ కు సూచించారుఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మానాధ్, డిఆర్ఓ ఎస్ .లవన్న, సీఈఓ చిరంజీవి, పిడి డిఆర్డిఏ సాంబశివారెడ్డి, పి డి ఐ సి డి ఎస్ హేన సుజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఈ ఏడాది గొబ్బెమ్మల పండుగ ప్రజలందరూ ఎంతోఉత్సాహంగా జరుపుకుంటున్నారు -నగర శాసనసభ్యులు డా. పి.అనీల్‌కుమార్





**నెల్లూరు,మేజర్‌న్యూస్:**నెల్లూరు నగరంలోని పెన్నానది ఒడ్డున జరిగిన గొబ్బెమ్మల పండుగ కార్యక్రమానికి నగర శాసనసభ్యులు డా. పి.అనీల్‌కుమార్ పాల్గొని దేవతా మూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించి, కార్యక్రమ ఏర్పాట్లను పర్యవేక్షించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. పెన్నానది ఒడ్డున ప్రతి ఏడాది ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గొబ్బెమ్మల పండుగకు జిల్లా నలుమూలల దేవాలయాల నుంచి దేవతా మూర్తులను పెన్నానది ఒడ్డున భక్తుల దర్శనార్థం కొలువు ఉంచడం జరుగుతుందన్నారు. ఈ ఏడాది గొబ్బెమ్మల పండుగ ప్రజలందరూ ఎంతో ఆహ్లాదకరంగా, ఉత్సాహంగా జరుపుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమానికి వచ్చిన భక్తులందరికీ, అలాగే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికి మంచి జరగాలని, అలాగే వారు కోరుకున్న కోరికలు తీరాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ అస్మ, గుంజి జయలక్ష్మి, ఓబిలి రవిచంద్ర, శ్రీ రంగనాథస్వామి ఆలయ ఛైర్మన్ మంచికంటి శ్రీనివాసులు, ఆఫ్కాఫ్ ఛైర్మన్ కొండూరు అనీల్‌బాబు, ఏ.పి.ఆగ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొణిదల సుధీర్, వైఎస్ఆర్‌సిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమం ప్రధాని నరేంద్ర మోడితోనే సాధ్యం కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్



**వాకాడు మేజర్ న్యూస్** భారత దేశంలో అభివృద్ధి,పేద ప్రజల సంక్షేమం ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ తోనే సాధ్యమని కేంద్ర మంత్రి దేవ్ సింగ్ చౌహాన్ అన్నారు.తిరుపతి జిల్లా వాకాడు మండలం ముట్టెంబాక గ్రామం లో బుధవారం బీజేపీ గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన వికసిత భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమంలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు.కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే నూతన సంవత్సర క్యాలండర్ ను కేంద్ర మంత్రి ఆవిష్కరించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ముందుగా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా గడచిన 75 సంవత్సరాలలో 65 ఏళ్లలో ఏ ప్రభుత్వం చేయలేని అభివృద్ధిని మోడీ నాయకత్వంలో పది సంవత్సరాలలోనే బీజేపీ సాధించిందించిదన్నారు.నరేంద్ర మోడీ నాయకత్వం లో బీజేపీ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయా లేదా తెలుసుకోనేందుకు వికసిత భారత్ సంకల్ప యాత్ర ద్వారా ఈ గ్రామానికి రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ తోట గోపినాథ్,వాకాడు తహసీల్దార్ నరసింహారావు,మాజీ శాసన మండలి సభ్యులు వాకాటి నారాయణ రెడ్డి,తిరుపతి జిల్లా బీజేపీ అధ్యక్షులు చంద్రప్ప, గూడూరు నియోజకవర్గం ఇంచార్జి పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి, ముట్టెంబాక గ్రామ సర్పంచ్ నల్లారెడ్డి అనిల్ కుమార్ రెడ్డి,బీజేపీ నాయకులు పనబాక కోటేశ్వరరావు,బిందు రెడ్డి,శరత్చంద్రారెడ్డి,వై యస్ ఆర్ క్రాంతి పథకం ఏపీఎం, సీసీ లు, వి వో ఏ లు,వివిధ శాఖల అధికారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తప్పిన పెను ప్రమాదం.



**నాయుడుపేట (మేజర్ న్యూస్):**నాయుడుపేట జాతీయ రహదారి నరసారెడ్డి కండ్రిగ దగ్గర బుధవారం నాడు పెను ప్రమాదం తప్పింది. జాతీయ రహదారిపై విజయవాడ వైపు వెళుతున్న కారును ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొనడంతో కారు ఎగిరి రహదారి మధ్యలో ఉన్న డివైడర్ పై పడింది. కారును ఢీకొన్న ట్రాక్టర్ పక్కనే ఉన్న పంట పొలాల్లో పడిపోవడంతో ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో ఇరువాహనాలలోని వ్యక్తులకు చిన్నపాటి గాయాలు మాత్రమే అవ్వడంతో పెను ప్రమాదం తప్పిందని చెప్పవచ్చు. ప్రమాద స్థలిని చూసిన స్థానికులు ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకుండా చిన్న గాయాలతో తప్పించుకోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. జాతీయ రహదారిపై పొగ మంచు విపరీతంగా ఉండడం మరియు ట్రాక్టర్ డ్రైవర్ రాంగ్రోట్లో రావడంతో ఈ ప్రమాదం సంబంధించిన స్థానికులు చర్చించుకున్నారు.